**Series FH1EG**

**SET ~ 4**

प्रश्न-पत्र कोड
Q.P. Code **7**

रोल नं.
Roll No.

परीक्षार्थी प्रश्न-पत्र कोड को उत्तर-पुस्तिका के मुख-पृष्ठ पर अवश्य लिखें ।
Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

- ఈ ప్రశ్న పత్రంలో అచ్చు వేసిన **15** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- విద్యార్థి ప్రశ్న పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.
- **14** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలోని వరుస సంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 కి ఇవ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చదవాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.

- Please check that this question paper contains **15** printed pages.
- Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **14** questions.
- **Please write down the serial number of the question in the answer-book before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the candidates will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# తెలుగు

# TELUGU

సమయం : **3** గంటలు — మొత్తం మార్కులు : **80**

Time allowed : **3** hours — Maximum Marks : **80**

## General Instructions :

1. This Question paper contains 4 Parts **A, B, C, D**. All questions are ***compulsory*** and to be written in answer sheet only.
2. **Part – A** has **2** questions with **4** internal multiple choice questions. Attempt **all 6** questions. **(12 marks)**
3. **Part – B** has **3** questions. First question has **7** internal multiple choice questions and Second question has **7** internal multiple choice questions. Attempt any **6** questions. Third question No choice. **(17 marks)**
4. **Part – C** has **1** question with **4** internal questions. Attempt any **one** question. **(6 marks)**
5. **Part – D** has **8** questions with internal choice questions. Attempt all questions as per instructions. **(45 marks)**
6. Read the instructions given in the main question before writing the answer.

*

సాధారణ సూచనలు :

1. ఈ ప్రశ్న పత్రం **ఎ, బి, సి, డి** అనే 4 విభాగాలను కలిగి ఉంది. అన్ని విభాగాల ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
2. **'ఎ'** విభాగంలో **రెండు** ప్రధాన ప్రశ్నలలో **ఆరేసి** బహుళైచ్ఛిక అంతర్గత ప్రశ్నలు ఉంటాయి. రెండింటిలో **ఒక** ప్రశ్నకు సరైన సమాధానాలను గుర్తించాలి.
3. **'బి'** విభాగంలో **మూడు** అంతర్గత ప్రశ్నలలో మొదటి ప్రధాన మరియు రెండవ ప్రధాన ప్రశ్నలలో **ఏడు** బహుళైచ్ఛిక ప్రశ్నలు ఉటాయి. **ఆరేసి** ప్రశ్నలకు సరైన సమాధానాలను గుర్తించాలి. మూడవ ప్రధాన ప్రశ్నకు **తప్పని సరిగా** సమాధానం రాయాలి.
4. **'సి'** విభాగంలో **ఒక** ప్రధాన ప్రశ్నలో **నాలుగు** అంతర్గత ప్రశ్నలు ఉంటాయి. **ఒక** ప్రశ్నకు సమాధానం రాయాలి.
5. **'డి'** విభాగంలో **ఎనిమిది** ప్రధాన ప్రశ్నలలో **పద్దెనిమిది** అంతర్గత ప్రశ్నలు ఉంటాయి. సూచనలను అనుసరించి వీటికి సమాధానాలను రాయాలి.
6. సమాధానం రాసే ముందు ప్రధాన ప్రశ్నలో ఇచ్చిన సూచనలను చదవండి.

## PART – A

(1) కింది **గద్యాంశాలను** చదివి ఏదైనా **ఒకటి** ఎన్నుకొని అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి. **6 × 1 = 6**

(అ) వ్యాసం అనే మాటను ఇంగ్లీషు భాషలోని ఎస్సేకు పర్యాయ పదంగా వాడుతున్నాం. వ్యాసం అంటే ఒక విషయాన్ని విపులీకరించి భావాలను వివరించి చెప్పటం అని అర్థం. వివిధ సామాజిక రంగాలకు సంబంధించిన భావాలను చక్కగా వ్యక్తపరచు సాధనమే వ్యాసం. వ్యాస రచయిత తాను చెప్పదలచుకున్న విషయాన్ని క్రమపద్ధతిలో కార్యకారణ సంబంధం ఉండేటట్లు చెబుతాడు. అనగా ఏ పనికైనా ఒక హేతువును వివరిస్తూ వివరించటం అన్నమాట. ఆ విధంగా చెప్పటం వల్లనే రచయిత వ్యాసం ద్వారా ఏం చెప్పదలచుకున్నాడో అది పాఠకునికి సరైన రీతిలో అర్థమవుతుంది. వ్యాస రచనలో పేరాలు అతి ముఖ్యమైనవి. వీటిలో సంపూర్ణ భావాన్ని ప్రతిపాదించే వాక్యాలు ఉంటాయి. అలాంటి వాక్య సముదాయాలను కలిపి ఒక వ్యాసం రూపొందుతుంది. వ్యాసం ఒక క్రమపద్ధతిలో పేరాకు పేరాకు మధ్య తర్కబద్ధతతో ఉన్నప్పుడే సమగ్రత ఏర్పడుతుంది. వీటి సముదాయమే వ్యాసం. వ్యాసంలో విషయ ప్రస్తావన, విషయ వివరణ, ముగింపు ఘట్టాలు ఉంటాయి. సాహిత్యంలో వ్యాస ప్రక్రియ అతి ప్రధానమైనదిగా భావింపబడుతున్నది. సాహిత్య వికాసం పొందినట్లే వ్యాసం కూడ సమాజ అవసరాలకు అనుగుణంగా వికాసం పొందింది. అనేక విధాలుగా మార్పులు చెందుతూ వస్తున్నది. వ్యాసాలను స్థూలంగా ఐదు రకాలుగా విభజించవచ్చు. వైజ్ఞానిక వ్యాసాలు, తాత్విక వ్యాసాలు, సమీక్ష వ్యాసాలు, పత్రిక వ్యాసాలు, చారిత్రక వ్యాసాలుగా విభజించవచ్చు. నరసింహ నాయుడు, పరవస్తు వేంకట రంగాచార్యులు, కందుకూరి మొదలైన వాళ్ళు ప్రమేయాలు, సంగ్రహాలు, వచన కావ్యాలు, ఉపవ్యాసాలు మొదలైన పేర్లతో వ్యాసానికి సమానమైన రచనలు చేశారు. కానీ ఈ వ్యాసం అనే మాటను మొట్టమొదట ఉపయోగించిన వారు గురజాడ అప్పారావు. తన రచనలు

వ్యాసాలు అనటంతో అప్పటి నుంచి తెలుగులో వ్యాసం రచనా ప్రక్రియగా స్థిరపడింది. కొడవటిగంటి కుటుంబరావు గారిని శాస్త్రవిజ్ఞాన వ్యాసకర్తగా గుర్తించారు. పానుగంటి లక్ష్మీ నరసింహారావు గారి వ్యాసాలు కూడా తెలుగు సాహిత్యంలో ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాయి. వారి వ్యాసాలు హాస్య అధిక్షేపంతో కూడి ఉంటాయి.

**ప్రశ్నలు :**

(i) పానుగంటి వారి వ్యాసాలు ఏ విధంగా ఉంటాయి ?

(a) ఆధునికతతో (b) హాస్య అధిక్షేపంతో

(c) సాహిత్యపరంగా (d) సామాజికతతో

(ii) వ్యాసం అనే పదాన్ని మొదట ప్రయోగించింది ?

(a) కందుకూరి వీరేశలింగం (b) గిడుగు రామమూర్తి

(c) గురజాడ (d) దాశరథి

(iii) శాస్త్ర విజ్ఞాన వ్యాసకర్త ?

(a) పానుగంటి (b) కుటుంబరావు

(c) రాళ్ళపలి (d) కందుకూరి

(iv) పై పేరాన్ని బట్టి వ్యాసాన్ని ఎన్ని రకాలుగా విభజించవచ్చు ?

(a) 2 (b) 5

(c) 4 (d) 3

(v) సామాజిక రంగాలకు సంబంధించిన భావాలను చక్కగా వ్యక్తపరచు సాధనం ?

(a) నవల (b) కథ (c) వ్యాసం (d) కథానిక

(vi) వ్యాస రచనలో అతిముఖ్యమైనవి ఏవి ?

(a) అక్షరాలు (b) పదాలు

(c) పుటలు (d) పేరాలు

(ఆ) రూపకం అనే పదానికి శబ్దరత్నాకరం నాటకం అనే అర్థాన్నిస్తోంది. కాబట్టి శ్రవ్యరూపకం అనే పదాన్ని శ్రవ్యనాటకం అనే అర్థంలో పరిగణించవచ్చు. కళ్లతో ప్రత్యక్షంగా చూడడం కాకుండా రేడియోలోనో లేదా మరో మాధ్యమంలోనో వినడానికి వీలయ్యే రూపకాన్ని శ్రవ్యరూపకం అని నిర్వచించవచ్చు. పాశ్చాత్యసాహిత్య ప్రభావంతో తెలుగులోకి ప్రవేశించిన సాహితీ ప్రక్రియల్లో శ్రవ్యరూపకం కూడా ఒకటి. శ్రవ్యరూపకాల్లో నటీనటుల హావభావాలు, చేష్టలు కనిపించవు. ఆంగిక, ఆహార్యాభినయాల కన్న వాచికాభినయానికే శ్రవ్యరూపకాల్లో ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఒక విధంగా చెప్పాలంటే వాచికాభినయం శ్రవ్యరూపకాలకు ప్రాణంలాంటిది. శ్రవ్యరూపకం ఆధునిక తెలుగు సాహిత్యంలో ఒక వినూత్న ప్రక్రియగా ఆవిర్భవించింది. తెలుగులో రూపక సాహిత్యారంభం శ్రవ్యనాటక రచనతోనే ప్రారంభమైంది. కోరాడ రామచంద్రశాస్త్రిగారి 'మంజరీ మధుకరీయం', వావిలాల వాసుదేవశాస్త్రి గారి 'నందక రాజ్యం' మొదలైన వాటిని ప్రసిద్ధ తెలుగు శ్రవ్యరూపకాలుగా చెప్పవచ్చు.

మొట్టమొదటిగా రేడియోలో ప్రసారమైన తెలుగు రూపకం సామినేని ముద్దుకృష్ణ రచించిన "అనార్కలి" వింజమూరి శివరామారావుగారి "రజకలక్ష్మి", "కళోపాసన", "విజయపతాక" మొదలైనవి పేర్కొనదగ్గ శ్రవ్యరూపకాలు. కొడవటిగంటి కుటుంబరావు శ్రవ్యరూపకాలలో కొత్త ప్రయోగాలు చేశారు. "భార్యా రూపవతీ", "కొరకాని కొయ్య" మొదలైనవి పరిగణించదగ్గ మంచి రచనలు. "కొమ్మ సంపెంగ", "ఆనంద నిలయం", "రాగద్వేషాలు" మొదలైన శ్రవ్య నాటకాలు రాసిన గోరా శాస్త్రిగారు పేర్కొనదగ్గ మంచి శ్రవ్యరూపకాలు రచించారు. "ప్రాగ్జ్యోతి", "చరిత్ర కందని కొందరు", "అడ్డం తిరిగిన కొందరు", "పరీక్ష" మొదలైన శ్రవ్యరూపకాలను హితశ్రీ రచించారు. ఆరుద్ర రచించిన "అక్కయ్యకు ప్రమోషన్", నాగభూషణ్ రచించిన "కల కాపురం", పి.ఎస్. ఆర్. అప్పారావు రచించిన "మంత్రి తిమ్మరుసు", కాటూరి వెంకటేశ్వరరావు రాసిన "మువ్వగోపాల" అనే శ్రవ్య రూపకాలు పేర్కొనదగ్గవి.

దృశ్య రూపకానికి, శ్రవ్య రూపకానికి భేదం లేకపోలేదు. దృశ్య రూపకాలు ప్రేక్షకుడి కళ్లముందు ప్రత్యక్షంగా జరుగుతాయి. అంటే రంగస్థలంపై నటీనటులు ఆహార్య, ఆంగిక, వాచికాభినయాలతో నటించడం దృశ్యరూపంలో ప్రధానాంశం. కానీ శ్రవ్య రూపకమన్నది శ్రోత రేడియో ద్వారా విని ఆనందించేది.

**ప్రశ్నలు :**

(i) రూపకం అనే పదానికి నాటకం అని అర్థాన్ని ఇచ్చేది ఏది ?

(a) ఆంధ్రనామ సంగ్రహం (b) శబ్దరత్నాకరం

(c) అమరకోశం (d) పైవన్నీ

(ii) శ్రవ్యరూపకం అనగా

(a) కళ్లతో ప్రత్యక్షంగా చూసేది (b) కళ్లతో ప్రత్యక్షంగా చూడనిది

(c) రెండూ (d) ఏదీ కాదు

(iii) మంజరీ మధురకరీయాన్ని రచించిందెవరు ?

(a) కోరాడ రామచంద్రశాస్త్రి (b) వావిలాల వాసుదేవశాస్త్రి

(c) ముద్దుకృష్ణ (d) ఆరుద్ర

(iv) వింజమూరి శివరామారావు గారి రచన ఏది ?

(a) నందకరాజ్యం (b) అనార్కలి

(c) రజకలక్ష్మి (d) భార్యారూపవతీ

(v) అక్కయ్యకు ప్రమోషన్ రచన ఎవరిది ?

(a) ఆరుద్ర (b) పి.ఎస్.ఆర్. అప్పారావు

(c) కాటూరి వెంకటేశ్వరరావు (d) నాగభూషణ్

(vi) మొట్టమొదటిసారిగా రేడియోలో ప్రసారమైన తెలుగు రూపకం

(a) నందకరాజ్యం (b) అనార్కలి

(c) రజకలక్ష్మి (d) భార్యారూపవతీ

(2) కింది **గద్యాంశాలను** చదివి ఏదైనా **ఒకటి** ఎన్నుకొని అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి. **6 × 1 = 6**

(అ) ప్రతి జాతికి ఒక సంస్కృతి ఉంటుంది. ఒక దేశంలోని జాతి ఆచార వ్యవహారాలు, పండుగలు, సంప్రదాయాలు, కళలు, నీతినియమాలు, మత విశ్వాసాలు అన్నీ కలిసి సంస్కృతి అవుతాయి. కొందరు సంస్కృతినే నాగరికత అని వ్యవహరిస్తున్నారు. నాగరికత వేషభాషల్లోనూ, అలవాట్లలోనూ కనిపిస్తుంది. సంస్కృతి అంటే సంస్కారమనే భావం కూడా ఉంది. పాశ్చాత్యుల సంస్కారానికీ, భారతీయుల సంస్కారానికీ చాలా తేడా ఉంది. భారతీయ సంస్కృతి అత్యంత ప్రాచీనమైనది. వేదకాలం నాటిది. భారత జాతుల్లో ఆర్యులున్నారు. ద్రావిడులున్నారు. అయినా భారతీయ సంస్కృతిలో ఏకత్వం ఉంది.

మనదేశంలో అనేక మతాలు, కులాలు, జాతులున్నప్పటికీ భారతీయ సంస్కృతి చెక్కుచెదరకుండా తన ఉనికిని నిలుపుకుంటూనే ఉంది. విభిన్న సంస్కృతులలో ఏకత్వం ఉండటమే భారతీయ సంస్కృతి విశిష్టత. భారతీయ సంస్కృతిలో కూడా వైవిధ్యాలు కనబడతాయి. కన్నడిగుల సంస్కృతి వేరు. తమిళుల సంస్కృతి వేరు. మలయాళీల సంస్కృతి వేరు. తెలుగువారి సంస్కృతి వేరు. ఉత్తర భారతదేశ సంస్కృతి,సంప్రదాయాలు వేరు.

ఒక జాతి నిర్వీర్యం కాకుండా ఆత్మ బలాన్ని సమకూర్చకోడానికి సంస్కృతి తోడ్పడుతుంది. మానవుడు సంఘజీవి. మానవ సేవయే మాధవ సేవ అని బోధించింది మన దేశ సంస్కృతి. ప్రతి మనిషికి తల్లి, తండ్రి, గురువు – ఈ ముగ్గురూ ప్రత్యక్షదైవాలు. ఇది మన భారతీయ సంస్కృతి.

ప్రశ్నలు :

(i) కొందరు సంస్కృతిని ఏమని వ్యవహరిస్తున్నారు ?

(a) న్యాయం (b) నాగరికత

(c) సంప్రదాయ (d) ఆచారం

(ii) అత్యంత ప్రాచీనమైదని ఏది ?

(a) ప్రపంచ సంస్కృతి (b) తెలుగు సంస్కృతి

(c) విదేశ సంస్కృతి (d) భారతీయ సంస్కృతి

(iii) సంఘజీవి ఎవరు ?

(a) దానవుడు (b) దేవతలు

(c) మానవుడు (d) ఎవరూకాదు

(iv) ప్రత్యక్షదైవాలు ఎవరు ?

(a) తల్లి (b) తండ్రి

(c) గురువు (d) అన్నీ

(v) ప్రతి జాతికి ఇది ఉంటుంది ?

(a) ఒక సంస్కృతి (b) ఒక పండుగ

(c) ఒక ధర్మం (d) ఒక న్యాయం

(vi) ఒక జాతి నిర్వీర్యం కాకుండా ఆత్మ బలాన్ని సమకూర్చుకోవడానికి తోడ్పడేది ఏది ?

(a) నాగరికత (b) సంస్కృతి

(c) సంప్రదాయ (d) అన్నీ

(ఆ) కాకతీయుల కాలంలో తెలుగు ప్రాంతమంతా ఏకఛత్రాధిపత్యం కిందికి వచ్చింది. ఈ కాలంలో తెలుగు ప్రాంతంలో ప్రధాన మతం పాశుపతశైవం. గోళకీ మతానికి చెందిన పాశుపత శివాచార్యులు గుంటూరు, కర్నూలు, కడప మండలాల్లోనే కాక ఇంకా అనేక స్థలాల్లో శైవ పీఠాలు స్థాపించారు. మందడంలోని గోళకీ మఠంలో ప్రసూతి ఆరోగ్యశాల కూడా ఉండేదని శాసనాల వల్ల తెలుస్తోంది. కాకతీయులు శిల్పాన్నే కాకుండా వాస్తుశిల్పాన్ని కూడా పోషించారు. నాట్యకళ కూడా ఆ కాలంలో వర్ధిల్లింది. గణపతి దేవుని సేనాని అయిన జాయపుడు సంగీత నాట్యశాస్త్రాల గురించి రెండు గొప్ప గ్రంథాలు రాశాడు. అయితే ఇప్పుడు వాటిలో నృత్తరత్నావళి మాత్రమే లభిస్తుంది. శ్రీశైలంలో అరవై నాట్యకూటాలు ఉండేవని చెప్పుకొనేవారు. ఆ కాలంలో సంస్కృత ఆంధ్రభాషలు సమానంగా వర్ధిల్లాయి. ఉభయ భాషల్లోనూ శాసనాలు వేయించారు. వీళ్ల కాలంలో మహాతటాకాలు నిర్మించడంవల్ల పాడిపంటలతో తులతూగుతూ దేశం సుభిక్షంగా విరాజిల్లింది. గణపతిదేవుడు తక్కిన మహాకవుల కృషివల్ల తెలుగు ప్రజలలో సమైక్యతా భావానికి ఆ కాలంలోని స్థిరమైన పునాదులు ఏర్పడ్డాయి. కాకతీయ సామ్రాజ్యం అంతరించినప్పటికీ ఆనాటి యుగ వైభవాన్ని తెలుగు భాషలో శైవ వాఙ్మయం గణనీయంగా ప్రస్తుతించింది. పండితారాధ్యుని శివతత్త్వసారం, పాల్కురికి సోమనాథుని బసవపురాణం, పండితారాధ్య చరిత్ర, నన్నెచోడుని కుమారసంభవం, విద్యానాథుని ప్రతాపరుద్రీయం ఆనాటి సాంఘిక పరిస్థితులకు దర్పణం పట్టిన అత్యుత్తమ గ్రంథాలు. మారన విరచితమైన మార్కండేయ పురాణం కూడా కాకతీయయుగం నాటిదే.

ప్రశ్నలు :

(i) కాకతీయుల యుగంలో ఏ మతం ప్రాముఖ్యం వహించింది ?

(a) వైష్ణవం (b) వీరశైవం

(c) బౌద్ధం (d) పాశుపతశైవం

(ii) మందడంలో ఏ మఠం ఉండేది ?

(a) శంకర మఠం (b) గోళకీ మఠం

(c) శృంగేరి మఠం (d) వ్యాస మఠం

(iii) విద్యానాథుడు రాసిన గ్రంథం ?

(a) బసవోదాహరణ (b) పండితారాధ్య చరిత్ర

(c) ప్రతాపరుద్రీయం (d) భారతం

(iv) కాకీతీయులు శిల్పకళనే కాకుండా మరే కళను పోషించారు ?

(a) వాస్తుశిల్పం (b) నాట్యకళ

(c) చోరకళ (d) చిత్రకళ

(v) కాకతీయ సామ్రాజ్యం సుభిక్షంగా ఉండటానికి కారణం ఏమిటి ?

(a) దానాలు చేయడం (b) ధర్మం ఆచరించడం

(c) మహాతటాకాలు నిర్మించడం (d) కావ్యాలు రాయడం

(vi) కాతీయుల కాలంలో సాంఘిక పరిస్థితులకు దర్పణం పట్టిన అత్యుత్తమ గ్రంథాలు ఏవి ?

(a) శివతత్త్వ సారం (b) బసవపురాణం

(c) కుమార సంభవం (d) అన్నీ

## PART – B

(3) కింది వాటిలో ఏవైనా **6** ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **6 × 1 = 6**

"గొనకొని వీఁడు నీకును శకుంతలకుం బ్రియనందనుండుసే"

(i) పైపద్య పాదం ఏ ఛందస్సుకి చెందింది ?

(a) ఉత్పలమాల (b) మత్తేభం

(c) చంపకమాల (d) శార్దూలం

(ii) పై పద్యపాదంలో యతిస్థానంగా గల అక్షరం ?

(a) కుం (b) శ

(c) న (d) త

(iii) శార్దూలంలో గల గణాలు ఏవి ?

(a) న జ భ జ జ జ ర (b) భ ర న భ భ ర వ

(c) స భ ర న మ య వ (d) మ స జ స త త గ

(iv) 1 సూర్యగణం, 2 ఇంద్రగణాలు, 2 సూర్యగణాలు కలిగిన పద్యం ?

(a) చంపకమాల (b) ఉత్పలమాల

(c) శార్దూలం (d) తేటగీతి

(v) ప్రాస అనగా ?

(a) ప్రతి పద్యపాదంలో రెండవ అక్షరం (b) మొదటి అక్షరం

(c) మూడో అక్షరం (d) నాలుగో అక్షరం

(vi) యతికి పర్యాయ పదం

(a) వడి (b) విరతి

(c) విరామం (d) అన్నీ

(vii) కింది వాటిలో ఇంద్రగణాలేవి ?

(a) య, ర, త, న, భ జ, స, మ (b) నల, నగ, సల, భ, ర, త

(c) నల, నగ, సగ, భ, ర, త (d) గల, నగ

(4) కింది వాటిలో ఏవైనా **6** ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **6 × 1 = 6**

(i) 'మా అమ్మ భూదేవిలా గొప్ప సహనవంతురాలు' ఇందులో ఉపమావాచకాన్ని గుర్తించండి.

(a) అమ్మ (b) భూదేవి

(c) లా (d) సహనవంతురాలు

(ii) ఉపమేయాన్ని కప్పిపుచ్చి ఉపమానాన్ని మాత్రమే చెబితే అది ఏ అలంకారం ?

(a) ఉపమాలంకారం (b) రూపకాలంకారం

(c) అర్థాంతరన్యాసాలంకారం (d) అతిశయోక్తి అలంకారం

(iii) అనేక అర్థాలు గల శబ్దాలను ఉపయోగిస్తే అది ఏ అలంకారం ?

(a) రూపకాలంకారం (b) ఉపమాలంకారం

(c) శ్లేషాలంకారం (d) అర్థాంతరన్యాసాలంకారాం

(iv) అర్థాంతరన్యాసాలంకారం లక్షణం ఏమిటి ?

(a) సంశ్లిష్ట వాక్యాన్ని సమాన్య వాక్యంతో సమర్థించి చెప్పడం

(b) సామాన్య వాక్యాన్ని విశేష వాక్యంతో సమర్థించి చెప్పడం

(c) సామాన్య వాక్యం సంయుక్త వాక్యంతో సమర్థించి చెప్పడం

(d) సంయుక్త వాక్యం సామాన్య వాక్యంతో సమర్థించి చెప్పడం

(v) "ఈమె ముఖచంద్రునిచే నేత్రానందం కలుగుచున్నది" ఇది ఏ అలంకారం ?

(a) రూపకాలంకారం (b) ఉపమాలంకారం

(c) శ్లేషాలంకారం (d) అర్థాంతరన్యాసాలంకారం

(vi) కింది వాటిలో అర్థాలంకారం ?

(a) రూపకాలంకారం (b) ఉపమాలంకారం

(c) అతిశయోక్తి అలంకారం (d) అన్నీ

(vii) ఉపమేయం అనగా

(a) వర్ణ్యం (b) అవర్ణ్యం

(c) ఉపమావాచకం (d) సమానధర్మం

(5) ఈ కింది **ఆంగ్ల గద్యాంశాన్ని** తెలుగులోకి అనువదించండి. **1 × 5 = 5**

The practice of love requires cultivation of three related attitudinal values – care, responsibility and respect. Care means an active concern for the well-being of those we love, like the mother's love for her child. She is ever watchful, and takes all possible measures to ward off any harm coming to the child. The sense of responsibility implies readiness to accept the obligation to look after the interest of the loved ones, and to respond to their needs. These needs may be material, emotional, psychological or even spiritual. In loving relationships we respect the individuality, the peculiarities and distinct endowments of the other person. We feel happy to help him or her grow according to his or her own genius.

## PART – C

(6) ఈ కింది వాటిలో ఏదైనా **ఒక దానిని** గూర్చి **200** పదాల్లో వ్యాసం రాయండి. **1 × 6 = 6**

(i) నిరుద్యోగ సమస్య నివారణా చర్యలు

(ii) మాతృభాషలో విద్యా బోధన ప్రయోజనాలు

(iii) వాతావరణ కాలుష్యం

(iv) అవినీతి నిర్మూలన

## PART – D

(7) ఈ కింది వాటిలో **ఒక దానికి** అర్థ సందర్భాన్ని వివరించండి. **1 × 4 = 4**

(i) గాడిద నీవునున్ కవివి కాదు కదా

(ii) ప్రజలమీదనె గురిపించాడు గుండ్లవర్షం

(8) ఈ కింది వాటిలో **రెండు ప్రశ్నలకు** సమాధానాలు రాయండి. **2 × 5 = 10**

(i) పూర్వపు తెలుగువారి ఆటలను గురించి రాయండి ?

(ii) వేమన పద్యాల్లోని హాస్యాన్ని వివరించండి ?

(iii) తెలుగులో వచ్చిన జాతీయోద్యమ కవిత్వాన్ని వివరించండి ?

(9) కింది వాటిలో **ఒక పద్యానికి** ప్రతిపదార్థ, తాత్పర్యాలను రాయండి ? **1 × 6 = 6**

(i) విపరీత ప్రతిభాష లేమిటికి నుర్వీనాథ ! యీ పుత్ర్ర గా
త్ర పరష్వంగ సుఖంబు సేకొనుము ముక్తాహార కర్పూర సాం
ద్ర పరాగ ప్రసరంబు( జందనము( జంద్రజ్యోత్స్నయుం బుత్ర్రగా
త్ర పరిష్వంగమునట్లు జీవులకు హృద్యంబే కడున్ శీతమే ?

(ii) రాముని డా(గురించి, నిను రావణు(డెత్తుక వచ్చువేళ, నీ
హేమ విభూష ణావళుల నేర్పడ బుశ్య మహా(ద్రి వైచినన్
మే మవి తీసి దా(చితిమి, మీ పతి యచ్చటి కే(గుదేర(గా(
దామరసాప్త నందనుండు తా నవి సూపిన( జూచి మెచ్చుచున్

(10) కింది వాటిలో **ఒక దానికి** అర్థసందర్భం రాయండి. **1 × 4 = 4**

(i) అమ్మతనం ముందు అమ్మకం తనం ఓడిపోతుంది.

(ii) రాక్షస పీడన నెదిరించాలె

(11) కింది వాటిలో **ఒక ప్రశ్నకు** సమాధానం రాయండి. **1 × 5 = 5**

(i) సీతాదేవి తన సందేశాన్ని హనుమతో ఏమని వివరించింది ?

(ii) కర్మభూమిలో పూసిన ఓ పువ్వా పాఠం ద్వారా కవి వివరించిన వరకట్న దూరాచారాన్ని విశ్లేషించండి ?

(12) కింది వాటిలో **ఒక ప్రశ్నకు** సమాధానం రాయండి. **1 × 6 = 6**

(i) "గవేషణ" నాటిక సారాంశాన్ని తెలపండి ?

(ii) 'ఆశఖరీదు అణా' లో తాత పాత్ర స్వభావం వివరించండి ?

(13) కింది వాటిలో **ఒక ప్రశ్నకు** సమాధానం రాయండి. **1 × 6 = 6**

(i) శతక లక్షణాల్ని తెలిపి ఏదైనా ఒక నీతి శతకాన్ని పరిచయం చేయండి ?

(ii) తెలుగు నవల స్వరూప స్వభావాలు, వర్గీకరణలను గురించి రాయండి ?

(14) కింది వాటిలో **ఒక ప్రశ్నకు** సమాధానం రాయండి. **1 × 4 = 4**

(i) ధూర్జటిని పరిచయం చేసి ఆయన రచనలను గురించి సంక్షిప్తంగా వివరించండి.

(ii) విస్వనాథ సత్యనారాయణను పరిచయం చేసి అతని రచనలను గురించి సంక్షిప్తంగా వివరించండి ?

(iii) కందుకూరి వీరేశలింగం పంతులు గారి గురించి రాయండి ?

---